01ATP18_01ATP18.qxd 18-05-2024 PM 10:35 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 19 మే 2024 పేజీలు: 04

తాడిపత్రి ప్రాంతంలో భయం..భయం..!

- సొంతింటికి వెళ్లలేని నాయకులు, కార్యకర్తలు
- దాడులు అడ్డుకోలేక అభాసుపాలైన పోలీసు శాఖ
- ఇంటిదొంగలే హింసను ప్రోత్సహించారని ఆరోపణలు
- సిట్ ఏర్పాటుతో సమగ్ర దర్యాప్తు

తాడిపత్రి, మే18, ప్రభాతవార్త

పోలింగ్ ముగిసిన అనంతరం తాడిపత్రిలో చెలరేగిన అల్లర్లతో సంబంధం లేని కుటుంబాలు కూడా భయం భయంగా కాలం వెల్లదీస్తున్నాయి. కళాశాల మైదానానికి అల్లరిమూకలు చేరుకోవడానికి తగినంత సమయమున్నప్పటికీ దాడులు అడ్డుకోవడంలో పోలీసు శాఖ అభాసుపాలైంది. ఇంటి దొంగలే హింసను ప్రోత్సహించారనే ఆరోపణలు ఎదుర్కొంటూ అప్రతిష్టపాలైంది. ఆలస్యంగా అ ప్ర మ త్త వై ఫ ల్యా టి కి బాధితులనే లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక పోలీసుల సాయంతో దాడులు చేయడం ఆ శాఖ ప్రతిష్టను మరింత దిగజార్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తాడిపత్రిలో అల్లర్లకు మూల కారణమైన తోపుడు బండి

సొంతింటికి వెళ్లలేని నాయకులు, కార్యకర్తలు..!

తాడిపత్రిలో చోటుచేసుకున్న అల్లర్లను నియంత్రించడంలో విఫలమైన పోలీసులు కేసులు నమోదు చేసి అమాయకులను కూడా ఇబ్బందులకు గురిచేస్తుండటంతో ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబాలకు దూరంగా గడపాల్సి వస్తోంది. ఆ రోజు జరిగిన అల్లర్లలో పాల్గొన్న వారిని లక్ష్యంగా చేసుకొని పోలీసులు అరెస్టుల వేట సాగిస్తే ఎలాంటి ఇబ్బంది లేదు కాని అల్లర్లలో పాల్గొనని రాజకీయ పార్టీలకు చెందిన మండల, గ్రామస్థాయి నాయకులను, సీనియర్ కార్యకర్తలను, అనుచరులను అరెస్టు చేస్తున్నారనే భయంతో వారు సొంతిళ్లకు కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. అల్లర్లతో సంబంధం లేని యాడికి మండల నాయకులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడంతో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా నాయకులు, కార్యకర్తలు లేని పల్లెలే కనిపిస్తున్నాయి. రాజకీయ పార్టీలతో కాస్తో కూస్తో సంబంధమున్న వారు కూడా ఇళ్లు విడిచి ఎక్కడో దూరంగా తలదాచుకుంటున్నారు. గోవా, షిర్డీ, హైదరాబాద్, శ్రీశైలం వంటి సుదూర ప్రాంతాల్లోనూ గ్రామాలకు సమీపంలోని గుట్టల్లో, పుట్టల్లో, తోటల్లోనూ తలదాచుకుంటూ బిక్కుబిక్కుమని కాలం వెళ్లదీస్తున్నారు. అల్లర్లలో పాల్గొన్న నిందితులపైన మాత్రమే చర్యలుంటాయని ఏ పోలీసు అధికారి ప్రకటించకపోవడంతో ఇంకెన్నాళ్లీ పరీక్ష మాకు అంటూ వందలాది మంది రాజకీయ సంబంధీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరెస్టుల విషయంలో రకరకాల వదంతులు వ్యాపిస్తుండటంతో అల్లర్లతో సంబంధంలేని రాజకీయ సంబంధీకుల కుటుంబ సభ్యులు కూడా నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోంది. గొడవ పడింది అల్లరి మూకలు, నిలువరించలేకపోయింది పోలీసులైతే మధ్యలో ఏ సంబంధం లేని మమ్మల్ని ఎందుకు ఇలా వేదనకు గురి చేస్తున్నారని ఆ కుటుంబాలకు చెందినవారు ఆపోతున్నారు.

పోలీసు అధికారుల తీరుపై వెల్లువెత్తిన విమర్శలు

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో విఫలమైన అధికారులను సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. తాడిపత్రి ఘటనకు సంబంధించి ఇప్పటికే ఎస్పీ అమిత్ బర్దర్, డీఎస్పీ గంగయ్య, సీఐ మురళీకృష్ణలను సస్పెండ్ చేసిన విషయం విదితేమ. సిట్ దర్యాప్తుతో ఇం కా ఎవరిపైనైనా వేటు పడనుందా అని అధికారుల్లో కలవరం మొదలైంది. ఏఎస్పీ రామకృష్ణ ఏకపక్షంగా జేసీ ప్రభాకర్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, అల్లర్ల అనంతరం పోలీసులు తన ఇంటిలోకి ప్రవేశించి నానా భీభత్సం సృష్టించారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో సిట్ దీన్ని పరిగణలోకి తీసుకుంటుందా అనే మీమాంస వ్యక్తమవుతోంది. రాజంపేట నుంచి వచ్చి జేసీ ఇంటిలో పనిమనిషి కిరణ్‌ను గాయపరచినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న డీఎస్పీ చైతన్యపై కూడా చర్యలుంటాయా అనే చర్చ సాగుతోంది. ఎమ్మెల్యే ఇంటిలో పోలీసుల దుశ్చర్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వీటన్నింటికీ కారణమైన ఏఎస్పీపై చర్యలు తీసుకునేంతవరకు న్యాయ పోరాటం చేస్తామని కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు, ఆ పార్టీ లీగల్ సెల్ అంటున్నారు.

రాగితోటపాలెమే రచ్చకు కారణం

తాడిపత్రి పట్టణంలోని రాగితోటపాలెంలో వైకాపా ఏజెంటుగా కూర్చున్న సంజీవ అనే వ్యక్తి తోపుడు బండిని, ఇంటి తలుపులను స్థానిక తెదేపా నాయకుల అనుచరులు ధ్వంసం చేయడంతో రచ్చకు దారితీసింది. తనకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యేకు తెలపడం, దీంతో పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి స్థానిక తెదేపా నాయకుడు సూర్యమునిని మందలిస్తుండగానే ఇరు పార్టీల అనుచరులు రాళ్లు రువ్వుకోవడంతో గొడవ మొదలైంది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, తెదేపా నాయకులు కాకర్ల రంగనాథ్, జగదీశ్వరరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున తమ అనుచరులతో సూర్యమునికి మద్దతుగా ఎమ్మెల్యే ఇంటిపైకి దాడికి తెగబడ్డారు. దీంతో పరిస్థితి రణరంగంగా మారింది. రెండు గంటలకు పైగా రాళ్లదాడులు, బాణాసంచా పేలుళ్లతో కళాశాల మైదానం బాహుబలిలో యుద్ధరంగంలా తయారైనా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించినట్లైంది. ఎస్పీ సైతం అటు ఇటు తిరగడం మినహా ఏమీ చేయలేని నిస్సహాయతలో పడిపోయాడు. ఈ ఘటనలో స్థానిక అల్లరి మూకలతో పాటు తెలంగాణాకు చెందిన అల్లరి మూకలు కూడా పాలుపంచుకున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి.

అనంతపురం జిల్లా ఎస్పీగా గౌతమిశాలి

అనంతపురం, మే 18 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా ఎస్పీగా గౌతమిశాలిని ఈసి నియమించారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో చెలరేగిన హంసకు అధికారులను బాధ్యులను చేస్తూకేంద్ర ఎన్నికల సంఘం కొరడా ఝులిపించింది. ముగ్గురు ఎస్పీలు, ఒక జిల్లా కలెక్టర్‌ను బాధ్యులుగా నిర్ణయిస్తూరాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికపై స్పందించింది. అనంతపురం ఎస్పీ అమిత్ బర్దర్‌ను సస్పెండ్ చేసింది. ఆయన స్థానంలో శనివారం నూతనంగా జిల్లా ఎస్పీగా గౌతమి శాలిని నియమించింది.

కళాశాల మైదానంలో అల్లరిమూకల ఆగడాలు

పోలీసులు కూడా నిలువరించలేని స్థాయికి అల్లర్లు

ఎమ్మెల్యే ఇంటివైపు టపాకాయలు వదులుతున్న ఆకతాయిలు

ఎమ్మెల్యే ఇంటిలో పోలీసు బలగాల దుశ్చర్యలు

వర్షాలు కురవడంతో మొదలైన వజ్రాన్వేషణ..!

వజ్రకరూరులో వ్యవసాయ భూముల్లో వజ్రాన్వేషణలో మునిగిపోయిన ప్రజలు

ఒక వ్యక్తికి లభించిన రాళ్లు

- వజ్రకరూరుకు ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల నుండి తరలివస్తున్న ప్రజలు
- వ్యవసాయ భూముల్లో ఉదయం మోదలు సాయంత్రం వరకు గాలింపు

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త

వర్షాలు పడటంతో వజ్రకరూరులో వజ్రాల కోసం వేట మొదలైంది. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో స్థానిక ప్రజలతోపాటు జిల్లాలోని ఉరవకొండ, గుత్తి, అనంతపురం, తాడిపత్రిలతోపాటు పక్క జిల్లా కర్నూల్, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, కర్నాటక రాష్ట్రం బళ్లారి, గదగ్, హాస్పెట్‌ల నుండి కూడా ప్రజలు తెల్లవారుజామునే టిఫిన్, భోజనం క్యారేజీలతోపాటు మండల కేంద్రానికి చేరుకొని ఉదయం మోదలు సాయంత్రం వరకు వ్యవసాయ భూముల్లో వజ్రాన్వేషణ కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... వజ్రకరూరులో వర్షం కురిసిన సమయాల్లో వజ్రాలు లభ్యం కావడం సర్వసాధారణ విషయం కావడం, అనేక మందికి ఇదివరకే విలువలైన వజ్రాలు లభించి ఉండటంతో ఒక్క వజ్రం లభిస్తే చాలు మన జీవితాలు మారిపోతాయన్న ఆశతో చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా ప్రజలు వజ్రాన్వేషణ కొనసాగిస్తున్నారు. కొద్దిగా మెరుస్తూ, వజ్రంలాగా కనిపించిన ప్రతి రాయిని సేకరించి తీసుకెళ్లి వాటిని వజ్రాల వ్యాపారులకు చూపించి అందినకాడికి విక్రయించుకొంటున్నారు. స్వచ్ఛందంగా వచ్చే ప్రజలతోపాటు కర్నూల్ జిల్లాకు చెందిన వజ్రాల వ్యాపారులు కూడా తమ అనుచరులను అద్దె మనుషులను కూలి ఇచ్చి మరీ ఇక్కడ వజ్రాల కోసం వెతుకులాట చేయిస్తుండటం విశేషంగా చెప్పాలి. సామాన్య ప్రజలకు అసలైన వజ్రం లభించినా వాటిని ఎలా విక్రయించుకోవాలో, వాటి విలువ ఎంతో తెలుసుకునే అవకాశంలేక చివరికి వజ్రాల వ్యాపారులు, లేదా వారి అనుయాయులను ఆశ్రయించడం పరిపాటిగా మారగా అమాయక ప్రజలు కొందరు వ్యాపారులు ఇచ్చే వేల రూపాయలకే విలువైన వజ్రాలను వారికి అప్పగించిన

మిగతా 3లో...

కౌంటింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- జెఎన్‌టియులో కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 18 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎలాంటి లోటుపాట్లు వుండరాదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాల సన్నద్ధంగా వుండాలని, ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బ్యారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో బందోబస్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, వెంటనే ట్రాఫిక్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద రెయిన్ ప్రూఫింగ్ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కోసం సర్వం సిద్ధంగా వుండాలని కలెక్టర్ ఆదేశించారు.

స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాట్లను చూసేందుకు అభ్యర్థుల కోసం జెఎన్‌టియులో గది ఏర్పాటు :

జెఎన్‌టియులో స్ట్రాంగ్ రూముల వద్ద చేపట్టిన ఏర్పాట్లను చూసేందుకు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల కోసం జెఎన్‌టియులో ప్రత్యేక గది ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జెఎన్‌టియులోని హంపి హాస్టల్‌లో అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా గదిని ఏర్పాటు చేశామని, అందులో ప్రత్యేకంగా టివిలను ఏర్పాటు చేయడం జరిగిందని, టివిల ద్వారా స్ట్రాంగ్ రూముల వద్ద చేపట్టిన ఏర్పాట్లను అభ్యర్థులు చూడవచ్చన్నారు. ప్రత్యేక గదిలో అభ్యర్థుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నోడల్ అధికారులు ఓబుల్‌రెడ్డి, అప్పాజీ, డిఎస్‌పిలు ప్రతాప్, మునిరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హంపి హాస్టల్

వివాహ వేడుకల్లో మృత్యు ఘంటికలు

- లారీని ఢీ కొన్న కారు - 6 మంది మృతి

రోడ్డు ప్రమాదంలో మృతులు

గుత్తి, మే 18 ప్రభాతవార్త

వివాహం నిశ్చయమై వచ్చే నెలలో పెళ్లి జరగాల్సి వుంది. పెళ్లి పనుల్లో భాగంగా హైదరాబాద్‌లో షాపింగ్ చేసుకుని ఒక గంటలోపు ఇంటికి చేరుకుంటామన్న ఆ కుటుంబీకులు రెప్పపాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మినహా కుటుంబం యావత్తు మృత్యుపాలైంది. పెళ్లిబాజాలు మోగాల్సిన ఆ ఇంట మృత్యుఘంటికలు మ్రోగాయి. గుత్తి శివారు ప్రాంతంలో శనివారం ఉదయం 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 6 మంది మృతి చెందారు. అనంతపురంకు చెందిన వారు హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు డివైడర్ ఎక్కి హైదరాబాద్ వెళుతున్న లారీని ఢీ కొంది. రెప్పపాటులో జరిగిన ఈ ప్రమాదం సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 6 మంది మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయి. అనంతపురంలోని గుత్తి రోడ్డులో నివాసం వుంటూ, పామిడిలో గుజిరీ వ్యాపారం చేసుకుంటూ షేక్‌అలీసాహెబ్ జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు బ్యాంకు ఉద్యోగి అయిన ఫిరోజ్‌బాషకు వివాహం నిశ్చయమై వచ్చే నెల 26న వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి పెళ్లి సామాగ్రి కొనుగోలు కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా బాచుపల్లి శివారు ప్రాంతంలో డ్రైవర్ గౌస్ నిద్రమత్తుకు లోనై కనురెప్ప మూయడంతో వాహనం అదుపుతప్పి డివైడర్ దాటుకుని హైదరాబాద్ వైపు వెళుతున్న లారీని వేగంగా ఢీ కొంది. ఈ సంఘటనలో అలీసాహెబ్ (58)తో పాటు అతని సోదరుని భార్య రెహనాభాను (44), మనవళ్లు ఆహిల్ (6), ఆయాన్ (3), పెళ్లికుమారుడు ఫిరోజ్‌బాష (28)లు దుర్మరణం పాలయ్యారు. డ్రైవింగ్ చేస్తున్న కుటుంబసభ్యుడు మహమ్మద్‌గౌస్ గాయాలు పాలుకావడంతో చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. అతని కోడలు జాహిదా (36) తీవ్రంగా గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఒకే కుటుంబానికి చెందిన వారు మృత్యుపాలు కావడంతో కుటుంబీకులు శోకసముద్రంలో మునిగిపోయారు.

కారు ప్రమాదం జరిగిన దృశ్యం

ప్రమాదం గురించి డిఎస్‌పి ఆరా తీస్తున్న దృశ్యం

సంఘటనా స్థలాన్ని గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ప్రమాదం సంఘటనపై సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐ రబీరసూల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిజాయితీ చాటుకున్న పోలీసులు :

రోడ్డు ప్రమాదంలో నుజ్జు అయిన కారులో వున్న 73 వేల రూపాయల నగదు, మరికొన్ని బంగారు ఆభరణాలను పోలీసులు బాధిత కుటుంబానికి అందచేసి తమ నిజాయితీ చాటుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను అనంతపురంకు తరలించేందుకు సహకరించి మానవత్వాన్ని చాటుకున్నారు.

జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలి

- డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 18 ప్రభాతవార్త

జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిఈఈ సెట్-2024, ఎస్ఎస్ఈ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు మరియు ఏపిఒఎస్ఎస్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యాశాఖ మరింత కష్టపడాల్సిన అవసరం వుందని, విద్యార్థులకు మంచిగా చదువు చెప్పాలన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో చదువు చెప్పాలని, మెరుగైన విద్య అందించేందుకు డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో జిల్లా, రాష్ట్రస్థాయి నిపుణులు వుండాలని, 10వ తరగతి ఇతర పరీక్షలన్ల విద్యార్థులు పాస్ పర్సంటేజ్ మరింత పెరగాలన్నారు. చదువు, ఉద్యోగం అందిస్తే జిల్లా యొక్క భవిష్యత్తు మార్చవచ్చని, ఉపాధ్యాయులు ప్రేరణ కలిగించేలా విద్యార్థులకు చదువు చెప్పాలని, ప్రతి ఒక్కరూ వంద శాతం పనిచేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు, సాంస్కృతిక, వ్యాసరచన, వక్తృత్వ తదితర ఎలాంటి పోటీలు జరిగినా జిల్లా విద్యార్థులు పాల్గొనేలా చూడాలని, అందులో బహుమతులు కూడా గెలవాలన్నారు. ఫెయిల్ అయిననప్రతి విద్యార్థిని ఒక ఉపాధ్యాయులకు మ్యాపింగ్ చేయాలని

మిగతా 3లో...

గుత్తి స్పెషల్ సబ్‌జైలును తనిఖీ చేసిన జిల్లా జడ్జి

గుత్తి, మే 18 ప్రభాతవార్త

పట్టణంలోని స్పెషల్ సబ్‌జైలును శనివారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు జిల్లా జడ్జి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బ్యారెక్‌లను పరిశీలించారు. వంట గదిలో సామాగ్రిని, పప్పుదినుసుల నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా స్టోర్ రూమును పరిశీలించారు. జైలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిమాండ్ ఖైదీలతో మాట్లాడుతూ క్షణికావేశంతో మరోదఫా తప్పులు చేయకుండా సత్‌ప్రవర్తనతో మెలగాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పిడి రత్నం, న్యాయవాదులు గంగాధర్‌కుమార్, సూర్యనారాయణ, నరసింహనాయుడు, కోర్టు టైపిస్టు సాదిక్‌పలి, తదితరులు పాల్గొన్నారు.

జైలులో వంట గదిని జిల్లా జడ్జి తనిఖీ చేస్తున్న దృశ్యం

02ATP27_02ATP27.qxd 18-05-2024 PM 10:43 Page 1

విద్యార్థులకు అడ్మిషన్ సమయం.. సర్టిఫికెట్లను త్వరగా ఇవ్వండి

- విద్యార్థుల తల్లిదండ్రులు

అగళి, మే 18 ప్రభాతవార్త

10వ తరగతితోపాటు ఆదర్శ పాఠశాల, డిగ్రీ ఉన్నత డిగ్రీలు కళాశాలలకు కెజి బివి పాఠశాలలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఇక అడ్మిషన్లు మొదలవుతాయి. అడ్మిషన్ సమయంలో విద్యార్థుల నుంచి క్యాస్ట్ సర్టిఫికెట్‌తోపాటు ఆదాయ దృవీకరణపత్రం, ఓబిసి సర్టిఫికెట్లతోపాటు ఆధార్‌కార్డులతోపాటు స్టడీ సర్టిఫికెట్లను, టిసిలు సమర్పిస్తేనే అడ్మిషన్లు చేసుకుంటారు. ఆధార్‌కార్డులో పేర్లు తప్పులు ఉన్నా, ఇన్షియల్ లేకున్నా వాటన్నింటినీ సరి చేసి సరైన వేళల్లో క ళాశాల వారు విద్యా సంస్థల వారు అడిగిన సమయానికి వాటిని సమర్పించాలి. ఆధార్ అప్‌డేట్‌తోపాటు కొత్తగా ఆధార్‌కార్డు తీసుకోవడం, పేర్లలో తప్పులు ఉంటే సరిచేయడం, సన్ ఆఫ్ తప్పులు ఉంటే సరిచేయడం, గ్రామం పేరులో తప్పులు ఉంటే సరిచేయడం, సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే వాటిని సరైన వేళల్లో సరిచేసి ఇవ్వక విద్యార్థుల తల్లిదండ్రులను ఇ బ్బందులకు గురి చేయడం, సరి చేస్తానని అప్లికేషన్లు తీసుకుని నెల తర్వాత కార్యాలయాల్లో సంప్రదిస్తే ముఖ్యంగా అగళజ కార్యాలయంలో సంప్రదిస్తేనిర్లక్ష్యంగా సమాధానంచెప్పడం, ఆ సర్టిఫికెట్లను సరి చేయకపోవడం ఇలాంటి ఇబ్బందులను విద్యార్థుల తల్లిదండ్రులకుకల్పిస్తున్నారు కావున, సంబంధజత ఉన్నతాధజకారులు ఇలాంటి ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. కళాశాల, పాఠశాల చదువు విద్యార్థుల భవిష్యత్తు చదువుపై ఆధారపడి ఉంటుంది. సరైన సర్టిఫికెట్లను సరైన వేళకు విద్యా సంస్థలకు సమర్పించాలి. కానీ సచివాలయ సిబ్బంది ఆధార్‌కార్డుల విషయంలో, తప్పులు దొర్లిన విషయాలను సరి చేయక, నెలల కొద్ది కార్యాలయాల చుట్టూ తిప్పుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. కావున పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వాటిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఘనంగా కన్యకా పరమేశ్వరి ఉత్సవం

అగళి, మే 18 ప్రభాతవార్త

వైశ్యుల ఆరాధ్య దైవం కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలను, ఉత్సవాన్ని వైశ్యా సోదరులు ఘనంగా జరుపుకున్నారు. వైశ్యవ్యాపారులు దుకాణాలను బంద్ చేసి ఉత్సవంలో పాల్గొన్నారు. పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని వివిధ రకాల పూలతో చూడ ముచ్చటగా అలంకరించారు. ఉదయాన్నే పంచామృతాభిషేకం, వివిధ అభిషేకాలతో పాటు వివధ రకాల పూజలు నిర్వహించారు. పూజ, మహామంగళ హారతి అనంతరం ప్రసాదాన్ని వితరణ చేశారు. కన్యకా పరమేశ్వరి మూల విరాట్‌ను రథంపై ఉంచి వివిధ రకాల పూలతో అలంకరించి పుర వీధుల గుండా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడి వేరుశనగను అందించండి

వ్యవసాయ అధికారి వీరనరేష్

గుడిబండ, మే 18 ప్రభాతవార్త

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి వీరనరేష్

మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ ఎంపి ఈఓలతో సమీక్ష నవమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనరేష్ మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన వేరుశనగ రైతులకు సబ్సిడి విత్తన కాయలను ఎలాంటి కొరత లేకుండా అందించాలని అధికారులకు సూచించారు. అలాగే వేరుశనగ విత్తన కాయలు అవసరమైన వారు రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. క్వింటాల్ వేరుశనగ బస్తాలు 5700 రూపాయలుగా ప్రభుత్వం సబ్సిడి ధర నిర్ణయించిందని ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

17 మంది బైండోవర్

చెన్నేకొత్తపల్లి, మే 18 ప్రభాతవార్త

కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ, ఎస్‌ఐలు

ధర్మవరం డిఎస్పీ ఆదేశాలమేరకు రామగిరి సిఐ ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన ఇరు పార్టీలకు చెందిన 17 మందిని శనివారం స్థానిక తహశీల్దారు వద్ద హాజరు పర్చినట్లు చెన్నేకొత్తపల్లి ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎన్నికల ఫలితాలను సర్వసాధారణంగా తీసుకుని వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు.

తహశీల్దారు ముందు బైండోవర్ చేస్తున్న పోలీసులు

రైతులకు వేరుశనగ విత్తనాలు 70% సబ్సిడీతో సరఫరా చేయాలి



బిజేపి చంద్రశేఖర్

మడకశిర మే 18 ప్రభాతవార్త: ప్రభుత్వం రైతులకు వేరుశనగ విత్తనాలు 70 శాతం సబ్సిడీతో సరఫరా చేయాలని బిజేపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వేరుశనగ పంటను సాగు చేస్తున్న ఉమ్మడి జిల్లా అనంతపురం మొదటిస్థానంలో ఉందని, రాష్ట్రంలో అత్యధికంగా సాగుచేస్తున్న పంట వేరుశనగ పంట అని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అయినప్పటికి కురిసే అరకొర వర్షం మీద అధారపడి రైతులు వేరుశనగ పంటను సాగుచేసి అప్పులపాలైనారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విత్తనాలు పెట్టుబడికి కూడా ఆర్థిక స్తోమత లేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి గత నాలుగు సంవత్సరాలలో వేరుశనగ సాగు విస్తీర్ణం 8.77 లక్షల హెక్టార్ల నుండి 3.79 లక్షల హెక్టార్లకు తగ్గిపోయిందని అన్నారు. అటు వాతావరణం ఒక కారణమైతే ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి ఇంకొక కారణంగా రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న 40శాతం సబ్సిడీతో కాకుండా కనీసం 70 శాతం సబ్సిడీతో ఇచ్చి రైతులను ఆదుకోవాలని బిజేపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. అలా ఇవ్వకపోతే రైతులతో కలసి ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చంద్రశేఖర్ తెలిపారు.

వేరుశెనగ కాయలకోసం రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోండి

-రైతులను సూచించిన ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త

ఆర్బీకేలో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ పద్మజ. చిత్రంలో ఏఓ శుభకర్ ఉన్నారు

ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసుకోవడాని కిగాను వేరుశెనగ విత్తన కాయలు అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు పద్మజ, మండల వ్యవసాయాధికారి శుభకర్ కోరారు. శనివారం వారు మండలంలోని వివిధ రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రైతులతో సమావేశాలు నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ, ఏఓ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి వేరుశెనగ విత్తనకాయల పంపిణీ జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనకాయల కోసం ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, మోబైల్ ఫోన్, ధ్రువీకరణ పత్రం తీసుకెళ్లి నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రైతులకు కే6, టీసీజీఎస్-1694 టీ/ఎల్ ఒక బ్యాగ్ పూర్తి ధర 2,850 రూపాయలు కాగా 40శాతం రాయితీపోను 1710 రూపాయలకు 2 బ్యాగుల పూర్తి ధర 5,700 రూపాయలుకాగా 2,280 రాయితీపోను 3,420 రూపాయలకు, 3 బ్యాగుల పూర్తి ధర 8,550 రూపాయలు కాగా 3,420 రూపాయలు రాయితీపోను 5,130 రూపాయలకు అందించడం జరుగుతుందన్నారు.

ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు

గుత్తి, మే 18 ప్రభాతవార్త

పట్టణంలో శనివారం శ్రీవాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాతకు అభిషేకాలు, అర్చనలు, మహామంగళహారతి, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి సభ్యులు, వాసవిక్లబ్ సభ్యులు, పెద్దఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆపద్బాంధవ ట్రస్టు సభ్యుడు రేణుమాకులపల్లి సుధాకర్

-రొద్దం మండలానికి చెందిన ముత్తప్పకు అత్యవసర సమయంలో రక్తదానం

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న సుధాకర్

మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామానికి చెందిన ఆపద్బాంధవ ట్రస్టు సభ్యుడు వాల్మీకి సుధాకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. రొద్దం మండలానికి చెందిన 60 సంవత్సరాల వయసుగల కె.ముత్తప్ప అనే వృద్ధుడికి గుండె సంబంధించిన ఆపరేషన్ చేయాల్సిరాగా అత్యవసరంగా అరుదైన ఏబీ నెగిటివ్ రక్తం ఎక్కించాల్సి రావడంతో రక్తం కోసం బ్లడ్ బ్యాంకు తదితర ప్రదేశాల్లో ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో ఉరవకొండకు చెందిన ఆపద్బాంధవ ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళీను వృద్ధుడి కుటుంబ సభ్యులు ఆశ్రయించడంతో ఆయన విషయాన్ని సదరు గ్రూపు రక్తం కల్గిన ట్రస్టు సభ్యుడు సుధాకర్‌కు తెలియజేయగా ఆయన అనంతపురంలోని శ్రీనిత బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశాడు. దీంతో ముత్తప్పకు రక్తం ఎక్కించి ఆపరేషన్ నిర్వహించారు. సరైన సమయంలో రక్తదానం చేసిన దాత సుధాకర్, ఆపద్బాంధవ ట్రస్టుకు వృద్ధుడు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రాయితీ విత్తనాల కోసం దరఖాస్తు చేసుకోండి

తాడిమర్రి, మే 18 ప్రభాతవార్త

వ్యవసాయ అధికారి రమాదేవి

తాడిమర్రిలోని వ్యవసాయ కార్యాలయంలో 40 శాతంరాయితీతో విత్తన వేరుశనగ పంపిణీ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించినట్లు వ్యవసాయ అధికారి రమాదేవి తెలిపారు. కె-6 పూర్తి ధర 9,500 రూపాయలు కాగా 40 శాతం రాయితీతో 3,800 రూపాయలు పోగా రైతులు 5700 చెల్లించి వేరుశనగ మూడుబస్తాలను పొంద వచ్చన్నారు. కావున రైతులు,రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదుచేయించుకుని సరుకు వచ్చిన వెంటనే రైతులకు అందిస్తామన్నారు.

వైభవంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి

- అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న భక్తాదులు

బెలుగుప్ప, మే 18 ప్రభాతవార్త

స్వామివారి మూల విరాట్

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి శనివారం బెలుగుప్ప గ్రామంలో వెలసిన శ్రీ విరూపాక్షేశ్వరస్వామి ఆశ్రమంలో స్వామి ఆశ్రమంలో స్వామివారి ఆరాధన, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం (రథోత్సవం) ఉదయం 8 గంటలకు స్వామివారికి గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, దేవనాండి పూజ, పంచగవ్య, ఆరాధన, రక్షాబంధనం, ఆచార్యాది, రుత్వక్వరణం, నవగ్రహపజ, పురోహితులచే కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రధాన కలశ స్థాపన నూతనంగా చేయించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి, గోవిందమ్మ అమ్మవారికి, విగ్రహాలకు పంచగవ్య అభిషేకం, పంచామృత అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, నేత్రోన్మిలనం, పూజా కార్యక్రమం నిర్వహించి, 10:30 గంటల నుంచి రథం దగ్గర నూతన రథంగా ప్రకరణం, హోమఘు, రథబలి, పూర్ణాహుతి కార్యక్రమాలు పూజలు నిర్వహించి మధ్యాహ్నం 12 గంటల నుంచి నారాయణసేవా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారికి మొక్కులు తరీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ పీఠాధిపతులు శ్రీ ఈశ్వరస్వామి ఆధ్వర్యంలో స్వామి భక్తులతో నిర్వహించడం జరిగింది.

కల్పవృక్ష, హనుమాన్ వాహనాలలో దర్శనమిచ్చిన చెన్నకేశవుడు

ధర్మవరం రూరల్, మే 18 ప్రభాతవార్త

శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 15వ తేది నుంచి 25వ తేది వరకు 11 రోజులపాటు ఒక్కొక్క రోజు ఒక రూపంలో చెన్నకేశవుడు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వేడుకల్లో 4వ రోజు శనివారం ఉ దయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాలు, భాను ప్రకాష్, చక్రధర్ వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ స్వామివారికి తొలి పూజలు నిర్వహించారు. స్వామివారు ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం సింహవాహనంలో ఆశీనులైన స్వామివారిని రథోత్సవం కమిటీ, ఉభయ దాతలు, భక్తాదులు రతాన్ని లాగి ప్రారంభించారు. పట్టణంలోని భక్తాదులకు ఆయా వాహనాల ద్వారా ఉదయము, సాయంత్రం వేళల్లో చెన్నకేశవస్వామి దర్శనమిచ్చారు. దాతల పేరిటన ప్రత్యేక పూజలు వనర్చి, తీర్థ ప్రసాదాలతోపాటు దాతలను ఘనంగా రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం అర్చకులు, భక్తాదుల నడుమ సత్కరించారు. ఆలయము వెలుపల, బయట విద్యుత్ దీపాలతో అలంకరణ, టెంకాయ పట్టా, మామిడాకులతో వివిధ పూలమాలతో అలంకరణ చేశారు. అనంతరం రథోత్సవ కమిటీ వారు అర్చకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికీ అన్ని సౌకర్యాలు కూడా కల్పించి, వేడుకల్లో వివిధ వాహనాల్లో సామివారిని ఊరేగించడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో ఉభయ దాతల సహాయ సహకారములతోనే విజయవంతంగా ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నడుస్తోందని, వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈఊరేగింపులో అన్నమయ్య సేవామండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య బృందం వారు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందర్నీ ముగ్దుల్నిచేశాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు, ఆలయ ఈఒ వెంకటేశులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, హరి, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవగాహనతో కంటి క్యాన్సర్ నివారణ సాధ్యం

- వ్యాధి ముదిరితే ప్రాణాంతకమే

- నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు

ధర్మవరం టౌన్, మే18 ప్రభాతవార్త

కంటిలోని క్యాన్సర్‌ను చూపుతున్న డాక్టర్ నరసింహులు

అవగాహనతో ప్రారంభ దశలోనే కంటి క్యాన్సర్‌ను గుర్తించి తగిన చికిత్స పొందితే వ్యాధి నివారణ సాధ్యమని విశ్రాంత జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ప్రపంచ కంటి క్యాన్సర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కంటికి క్యాన్సర్ సోకుతుందన్న విషయం ఆశ్చర్యం కలిగించినా, శరీరంలోని ఇతర అవయవాలకు సోకినట్లే కంటికి కూడా కాన్సర్ సోకుతుందని తెలిపారు. ముఖ్యంగా పుట్టినప్పటినుండి రెండేళ్ళ వయసు చిన్నపిల్లలకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. సాధారణంగా జన్యు సంబంధం వల్ల ఈ వ్యాధి వచ్చే అకాశం ఉందని తెలిపారు. కంటిలోని రెటీనా పొర నుండి ప్రారంభమై కంటిలోని అన్ని భాగాలకూ వ్యాపిస్తుందన్నారు. కంటిలోని నరము ద్వారా మెదడుకు వ్యాపించినప్పుడు వ్యాధి ప్రాణాంతకంగా మారుతుందని తెలిపారు. కంటిలో ఉన్న నల్లగుడ్డులోని కంటిపాపలో తెల్లటి చుక్కలాగా కనిపిస్తుందని, క్రమంగా అక్కడ నుండి కంటిలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. తల్లి ఒడిలో ఉన్న చిన్నారి కళ్ళను తల్లి తదేకంగా గమనిస్తూ ఉంటే కంటిలోని మార్పును సులభంగా గుర్తించవచ్చని సూచించారు. కంటిలోని మార్పును గుర్తించిన వెంటనే కంటి డాక్టర్ సంప్రదించాలని సూచించారు. కంటిలోని శుక్లము కూడా తెల్లగానే ఉంటుందని, అయితే కంటి డాక్టర్ కంటి పరీక్షల ద్వారా క్యాన్సర్‌తో పాటు దాని స్థాయిని గుర్తిస్తారన్నారు. గతంలో కంటి క్యాన్సర్ సోకితే కంటిని తొలగించాల్సివచ్చేదని, అయితే కంటి చికిత్సా పద్ధతులలో వచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల కంటిని తొలగించకుండానే కంటిచూపును పునరుద్ధరించే అవకాశం ఉందని తెలిపారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించినప్పుడే ఇది సాధ్యమన్నారు. ఆలస్యమైతే కంటిని తొలగించడంతో పాటు వ్యాధి మెదడుకు వ్యాపిస్తే ప్రాణాంతకంగా కూడా మారుతుందని ఆయన హెచ్చరించారు. కంటి క్యాన్సర్ నివారణకు మందులతో పాటు లేజర్ చికిత్స, రేడియేషన్ చికిత్స అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భయంకరమైన ఈ వ్యాధి స్వాభావికంగా దానికదే కరిగిపోయే అవకాశం కూడా ఉందని, అయితే అందుకోసం ఎదురుచూడడం సమంజసం కాదన్నారు. తొందరగా గుర్తించి చికిత్సపొందితే జనంలో ఉన్న సామెత ప్రకారం చావు తప్పి కన్ను మాత్రమే లొట్టపడుతుందని డాక్టర్ తెలిపారు. 'సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అన్న నానుడిని ఆయన గుర్తుచేశారు.

వైభవంగా వాసవి జయంతి

వాసవి మాతను ఊరేగిస్తున్న దృశ్యం

అందంగా అలంకరించిన వాసవి మూల విరాట్

తాడిమర్రి, మే 18 ప్రభాతవార్త

మండలంలో వాసవి మాత జయంతిని ఆర్యవైశ్యులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కన్యకా పరమేశ్వరి ఆలయంలో మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. కన్యకా పరమేశ్వర ఉత్సవ విగ్రహాన్నిగ్రామంలోకి తీసుకెళ్లి వీరభద్ర స్వామి గుడి వద్ద ప్రత్యేక పూజల అనంతరం కళిశాల్లో పవిత్ర జలాన్ని తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించి భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి, యువజన సంఘం, సభ్యులు పాల్గొన్నారు. పలు గ్రామల నుంచి వచ్చిన వైశ్యులు అమ్మవారికి ఫలపుష్పాలు సమర్పించి తీర్థప్రసాదాల స్వీకరించారు.

విత్తన వేరుశెనగ కోసం పేర్లను నమోదు చేయించుకోండి

రామగిరి, మే 18 ప్రభాతవార్త

వేరుశెగన పంట సాగు చేసే రైతులు విత్తన కాయల కోసం ఆయా గ్రామాల్లోని ఆర్‌బికెల్లో పేర్లను నమోదు చేయించుకోవాలని శనివారం ఏఓ మురళీ కృష్ణ తెలిపారు. 40 శాతం ప్రభుత్వ రాయితీతో కె-6 రకం విత్తన కాయలను అందించడం జరుగుతుందని, 30 కిలోల బస్తా రూ.1710 చెల్లించి రైతులు విత్తనకాయలు పొందవచ్చన్నారు. విత్తన కాయలు అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, సెల్ నెంబర్‌తో వెళ్లి ఆర్‌బికెలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు.

వైభవంగా లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

- భక్తులతో కిటకిటలాడిన పెన్నహోబిళ క్షేత్రం

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త

శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి గ్రామ ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

-త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త

గిరిబాబును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గిరిబాబును మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి శనివారం వరామర్శించారు. మూడు రోజుల క్రితం ఆయన అనారోగ్యానికి గురై అనంతపురంలోని సన్ రే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆసుపత్రికి వెళ్లి గిరిబాబును పరామర్శించి ఆరోగ్యం గూర్చి అడిగి తెలుసుకొని వైద్యులతో మాట్లాడారు. గిరిబాబు త్వరలో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

సీట్ల కోసం ఈనెల 20వ లోగా దరఖాస్తు చేసుకోవాలి

-రాగులపాడు రెసిడెన్షియల్ గిరిజన పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త

వజ్రకరూరు మండలంలోని రాగులపాడు గ్రామంలోగల ఏపీ గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని వివిధ తరగతుల్లో సీట్ల కోసం విద్యార్థులు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 3వ తరగతిలో ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓసీలకు 4 సీట్లు ఉన్నాయన్నారు. 4వ తరగతిలో ఎస్టీలకు 40 సీట్లు, 5వ తరగతిలో ఎస్టీలకు 37 సీట్లు, 6వ తరగతిలో ఎస్టీలకు 30 సీట్లు, 7వ తరగతిలో ఎస్టీలకు 12 సీట్లు, 8వ తరగతిలో ఎస్టీలకు 12 సీట్లు, 9వ తరగతిలో ఎస్టీలకు 19 సీట్లు ఖాళీ ఉన్నాయని ప్రిన్సిపాల్ వివరించారు.

ప్రతి వాహనానికి సరైన రికార్డులు తప్పనిసరి ఉండాలి

- మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్

ధర్మవరం రూరల్, మే 18 ప్రభాతవార్త

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రతి వాహనానికి తగ్గ రికార్డులు తప్పనిసరిగా ఉండాలని మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అనేక వాహనాలను తనిఖీ చేశారు. ఈ మేరకు వాహనానికి సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, రెన్యూవల్, వాహన కండిషన్, పొల్యూషన్ రికార్డులు, విధిగా తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేని ఐదు వాహనాలకు 30వేల రూపాయలు జరిమానా విధించినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎవరైనా రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలతోపాటు కేసులు కూడా నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. తప్పనిసరిగా టూ వీలర్ ఫోర్ వీలర్ వారు రోడ్డు నియమ నిబంధనలను తప్పక పాటించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, టు వీలర్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ బెల్ట్ వేసుకుని వాహనాన్ని నడపాలన్నారు. మద్యం సేవించి నడిపితే ప్రమాదాలతోపాటు ప్రాణాలు కూడా పోయే అకాశాలు ఉంటాయన్నారు. అవివేగం ప్

03ATP18_03ATP18.qxd 18-05-2024 PM 10:50 Page 1

జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలి

హాజరైన అధికారులు

మొదటిపేజీ తరువాయి...8వ తరగతి నుండే విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ మొదలు పెట్టాలని, పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. పెద్దస్థాయిలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, ఇందుకోసం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.

డిఈఈ సెట్, ఎస్ఎస్ఈ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ మరియు ఏపిఒఎస్ఎస్ పరీక్షల కోసం ఏర్పాట్లు చేయాలి :

జిల్లాలో డిఈఈ సెట్, ఈ అడ్వాన్స్ సప్లమెంటరీ, ఏపిఒఎస్ఎస్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏపి ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్ఈ, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్‌కు సంబంధించి జూన్ 1 నుండి 8 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఈకి సంబంధించి 2 పరీక్ష కేంద్రాల్లో 427 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్‌కు సంబంధించి 5 సెంటర్లలో 964 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి జూన్ 10 నుండి 12వతేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 2 నుండి 5 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 3 కేంద్రాల్లో 379 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలను రాయనున్నారని తెలిపారు.

ఎస్ఎస్ఈ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు మే-2024కు సంబంధించి మే 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 45 పరీక్షా కేంద్రాల్లో 585 పాఠశాలల నుండి 13,332 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. డిఈఈ సెట్-2024కు సంబంధించి మే 24వతేదీన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 1 కేంద్రంలో పరీక్ష నిర్వహిస్తుండగా 34 మంది విద్యార్థులు, నలుగురు శారీరక వికలాంగ విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పెట్టాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వచ్చినప్పుడు వారితో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఇఓ వరలక్ష్మి, ప్రభుత్వ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ గోవిందనాయక్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, లేబర్ డిసి లక్ష్మీనరసయ్య, జిల్లా ట్రెజరీ కార్యాలయం డిడి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా వాసవి జయంతి మహోత్సవం

అమ్మవారి గ్రామోత్సవాన్ని జరుపుతున్న దృశ్యం

పామిడి, మే 18 ప్రభాతవార్త

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ వాసవి జయంతి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మాతృమండలి సభ్యులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక అలంకరించి అభిషేకాలు, అర్చనలు, పూజలను చేపట్టారు. శ్రీ వాసవి సహస్రనామ అష్టోత్తర శతనామావలి, లలిత సహస్రనామ పారాయణం పఠించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని విశేష పుష్పాలంకరణ గావించి శ్రీ వాసవి మాతృమండలి కళశాల మధ్య గ్రామోత్సవాన్ని చేపట్టగా భక్తులు పూజలు చేపడుతూ గేయాలను ఆలపించారు. నివేదన అనంతరం మహామంగళహారతి సహపంక్తి బోజనాలు జరిగాయి. ప్రత్యేకాలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాతను దర్శంచుకున్న భక్తాదులు తమ మొక్కుబడులను తీర్చుకుంటూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.నారాయణమూర్తి, బి.వి.రత్నమయ్య, ఉపేంద్ర, సాయిప్రకాష్, నల్లయ్య, విశ్వనాథ్, శివరంగయ్య, నాగార్జున, శ్రీ వాసవి మాతృమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో వీర బ్రహ్మేంద్ర స్వాముల వారు

శింగనమల, మే 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు వద్దవెలిసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆరాధన మహోత్సవంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారికి పూజలునిర్వహించారు. వచ్చిన భక్తాదులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాయ్య ఆచారి, కిష్టప్ప ఆచారి, కృష్ణ ఆచారి, మహేష్, విశ్వరూప, బ్రహ్మాయ్య, కేశవాచారి, అశ్వర్థయ్య, రమణయ్య, లోలూరు విశ్వరూప, పార్థ, ఆంజినేయ ఆచారి, సావిత్రమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

వాసవి మాత ఊరేగింపులో పాల్గొన్న ఆర్య వైశ్యులు

శింగనమల, మే 18 ప్రభాతవార్త

మండలపరిధిలోని సోదనపల్లి గ్రామంలో శనివారం వాసవి క న్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పూజలు చేసి వాసవి మాత మంత్రోచ్చారణ నామాలతో గ్రామపుర వీధుల గుండా డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్యులు నాట ్యం చేస్తూ సంతోషంగా అమ్మవారిని ఊరేగించారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆడిశేషయ్య, సురేష్, భాను, సత్యనారాయణ, మండల పరిధిలోని ఆర్యయవైశ్యులు పాల్గొన్నారు.

వర్షాలు కురవడంతో మొదలైన వజ్రాన్వేషణ..!

మొదటిపేజీ తరువాయి....

దాఖలాలు కూడా అనేక ఉన్నాయి. లక్షలు, కోట్లు విలువైన వజ్రాలకు కూడా కొన్ని వేల రూపాయలు మాత్రమే ధరలు నిర్ణయించి వజ్రాల వ్యాపారులు హస్తగతం చేసుకొని కోట్లకు పడగలెత్తుతున్నట్లు తెలుస్తోంది.

అన్నీ తెలిసినా ప్రశ్నించేంవారు కరువు

భారతీయ భూ వైజ్ఞానిక సర్వేక్షణకు చెందిన వజ్రముల ప్రక్రమణ కర్మాగారము కల్గిన వజ్రకరూరులో కోట్లు విలువచేసే వజ్రాల వ్యాపారం నిర్విరామంగా కొనసాగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్న విమర్శలున్నాయి. ఇదివరకు ఇక్కడి ప్రధానమైన రెండు శాఖలకు చెందిన కొందరు అధికారులు వజ్రాల వ్యాపారస్తుల నుండి వేలు, లక్షలాది రూపాయల నజరానాలు అందుకొంటూ ప్రభుతా ్వానికి చెందాల్సిన సంపద కళ్లముందరే ప్రైవేటు వ్యక్తుల చేతికి చేరుతున్నా పట్టించుకోలేదని బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ ఏదైనా వజ్రం లభించినట్లు తెలియగానే ఆయా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు రంగంలోకి దిగడం వారి వాటా వారు తీసుకొని నిమ్మకుండిపోవడం పరిపాటిగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదాడికి ఇక్కడ కొన్ని కోట్ల రూపాయల వజ్రాల వ్యాపారం కొనసాగుతోందని అయినా ఏనాడు అధికారులు ఇక్కడ ఒక్క వజ్రం స్వాధీనం చేసుకొని క్రయ విక్రయదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని స్థానిక చెబుతున్నారు.

గత ఏడాది పలువురికి లభ్యమైన వజ్రాలు :

కాగా గత ఏడాది వర్షాలు కురిసిన సమయంలో స్థానికులు కొందరితోపాటు ఇతర ప్రాంతాల నుండి వజ్రాన్వేషణకు వచ్చిన వారికి విలువైన కొన్ని వజ్రాలు అభించినట్లు విశ్వసనీయంగా తెలుసో ్తంది. ఫలానా వ్యక్తికి వజ్రాలు లభించాయని తెలియగానే వజ్రాల వ్యాపారుల అనుయానులు కొందరు రంగంలోకి దిగి వారిని వజ్రాల వ్యాపారుల వద్దకు తీసుకెళ్లి వాటికి ధర నిర్ణయించి దక్కించుకొన్నట్లు తెలుస్తోంది. లక్షలు, కోట్ల రూపాయలు విలువ చేసే వజ్రాల జీరో వ్యాపారం ఇక్కడ నిరి ర్ఘ్నంగానిత్యం కొనసాగుతున్న సంబంధిత శాఖల అధికారులు ఎవ్వరినీ బాధ్యులను చేయకుండా నిమ్మకుండిపోవడం విమర్శలకు తావిస్తోంది.

రైతులకు అన్ని రకాల విత్తనాలను సబ్సిడీతో అందచేయాలి

- కుందు శ్రీనివాసులురెడ్డి

మాట్లాడుతున్న కుందు శ్రీనివాసులురెడ్డి

పుట్లూరు, మే 18 ప్రభాతవార్త

మండలాల్లోని రైతులకు వేరుశనగతో పాటు అన్ని రకాల విత్తనాలను సబ్సిడీతో అందచేయాలని బిజెపి శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి ప్రతి మండలాల్లో వేరుశనగ విత్తనాలకు దరఖాస్తు చేసుకోవాలని అగ్రికల్చర్ అధికారులు చెబుతున్నారు గానీ ఒక వేరుశనగ విత్తనాలే కాకుండా రాగి, నువ్వులు, పొద్దుతిరుగుడు, కంది, జొన్న, తదితర విత్తనాలను నియోజకవర్గంలోని మండలాల అధికారులు 50 శాతం సబ్సిడీతో అందచేయాలన్నారు. అదేవిధంగా విత్తనాలకు దరఖాస్తు చేసుకోని రైతులకు కూడా రైతు భరోసా కేంద్రంలో వారి పొలాలకు సరిపడు విత్తనాలు అందచేయాలన్నారు. దేశానికి రైతు వెన్నెముక లాంటి వాడని మన భారతదేశంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కావునా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సబ్సిడీతో రైతులకు విత్తనాలు అందచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పుట్లూరు మండల ఉపాధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చ మండలాధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మధుసూదన్, చంద్ర, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథస్వామి

తాడిపత్రిరూరల్, మే 18 ప్రభాతవార్త

శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథ స్వామికి శనివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది కాశీం పాల్గొన్నారు.

కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామిని అలంకరించిన దృశ్యం

అమడగూరు, మే 18 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆలయంలో, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పిచ్చలకొండ వీరాంజనేయస్వామి ఆలయంలో, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని టెంకాయలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు అర్చకులు పంచామృతం, ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఘనంగా శ్రీవాసవిమాత జయంతి వేడుకలు

వాసవిమాత విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

యల్లనూరు, మే 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం శ్రీవాసవిమాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో వుంచి ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అలాగే హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనకాయలకు ఆర్‌బికెలో నమోదు చేసుకోండి

-వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్

వేరుశనగ విత్తన కాయలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి

తనకల్లు, మే 18, ప్రభాతవార్త:

మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ కాయల కొరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని శనివారం మండల వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్ తెలిపారు. వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, మొబైల్ ఫోన్ తీసుకొని రైతు భరోసా కేంద్రం నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. రైతు యొక్క భూమి విస్తీర్ణాన్ని బట్టి 40శాతం సబ్సీడిపై 0.50 సెంట్లలోపు ఉన్న రైతులకు 1 బ్యాగ్, 0.51 సెంట్ల నుండి 1 ఎకరం ఉన్న రైతులకు 2 బ్యాగ్‌లు, 1 ఎకరం పైన ఉన్న రైతులకు 3 బ్యాగ్‌లు ఇవ్వడం జరుగుతుందనీ, ఒక బ్యాగ్ ధర రూ. 1710/-, రెండు బ్యాగుల ధర రూ. 3420/-, మూడు బ్యాగ్‌ల ధర రూ. 5130/- చెల్లించాలనీ ప్రభుత్వం పంపిణీ మార్గదర్శకాలు నిర్ధారించిందని మండల వ్యవసాయ అధికారి భి. శ్రీహరినాయక్ తెలిపారు. తనకల్లు మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో మే 18వ తేది శనివారం 300.60 క్వింటాళ్ళ వేరుశనగ కాయలను నిల్వచేయడం జరిగిందనీ, పై అధికారుల ఆదేశాల మేరకు విత్తన కాయల రిజిస్ట్రే ్షన్ ప్రారంభం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

స్వామి వారి దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు

కదిరి, మే 18 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దర్శనానికి శనివారం రోజు భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే క ఆక కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తుల రద్దీతో స్వామివారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. ముఖ్యంగా స్వామివారు ఇంటి ఇలవేల్పుగాఉండే భక్తాదులు కర్ణాటక రాష్ట్రం నుంచి వివిద ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఆలయంలో కార్తిక మాసంలో భక్తులు విశేషంగా దీపాలను వెలిగించారు. స్వామివారి ఇలవేల్పు అయిన భక్తాదులు తలనీలాలను, తుల భారం, మొక్కుబడులు సమర్పించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అతి శీగ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం, ఉచిత దర్శనములను ఆలయ సిబ్బంది ఎలాంటి సమస్యలు తలెత్తకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం నైవేద్య ప్రసాద వితరణతో నిత్య అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఘనంగా వాసవీ అమ్మవారి జయంతి వేడుకలు

మహా కలశాలు యజ్ఞ పూజలో ఆర్యవైశ్యులు

నల్లచెరువు, మే 18, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం నందు వాసవీ జయంతి వేడుకలను ఆర్యవైశ్యసంఘం సభ్యులు, మహిళలు ఘనంగా జరుపుకున్నారు. వాసవీ అమ్మవారికి మొదటగా ప్రత్యేక పూజలు, గణపతి పూజ, అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి హోమము,పూర్ణాహుతి, 108 రకాల హారతులు, మహా మంగళహారతి నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శనివారం సాయంత్రం అమ్మవారి చిత్రపటం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని వాసవి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు

కదిరి, మే 18 ప్రభాతవార్త

స్థానిక ఆర్టిసి డిపో నుంచి గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ డి.మైనుద్దీన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23-5-2024 గురువారంరోజు అరుణాచలం పుణ్యక్షేత్రంలో పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదర్శనకు కదిరి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వెళ్తారన్నారు. భక్తుల కోరిక మేరకు 22న బుధవారం ఉదయం స్థానిక ఆర్టిసి బస్టాండ్‌లో 9:00 గంటలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. కానిపాకం, కంచి, స్వర్ణ దేవాలయాలు కూడా భక్తులకు చూపించబడుతాయన్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సులలో పెద్దలకు రూ.1050, సూపర్‌లగ్జరీలో రూ.1300లుగా చార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ నెంబర్ 9052537054 ద్వారా కూడా టికెట్లను ఫోన్ పే ద్వారా నమోదు చేసుకోవచ్చని డిపో మేనేజర్ తెలిపారు. కావున భక్తులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అసిస్టెంట్ మోనేజర్లు మోకా హరి మోహన్, హరితలు కోరారు.

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, మే 18 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్‌లో ఏపిపిఎస్సి గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఉచిత శిక్షణకు ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు గ్రూప్-2 మెయిన్స్ ఉచిత శిక్షణకు ఈనెల 21వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూకొఠారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 60 మంది అభ్యర్థులకు ఈ నెల 23వ తేది నుంచి 60 రోజులపాటు ఉచిత శిక్షణతోపాటు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందజేయబడుతుందన్నారు. గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధజంచిన అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష హాల్ టికెట్, 10వ తరగతి, ఇ ంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ, ఆధాయ ధృవీకరణ పత్రం (తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.లక్ష లోపు మాత్రమే), ఆధార్ బ్యాంక్‌పాస్‌బుక్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఈనెల 21తేదీలోపు అనంతపురంలో కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ బిసి, స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులు అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో ఫోన్ నెంబర్ 7799043773, 9704204905లకు సంప్రదించాలని కోరారు.

పరిశోధన,సుజనాత్మకతపై హైదరాబాద్‌లో జాతీయ సదస్సు

గోరంట్ల మే 18 ప్రభాతవార్త

జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న డాక్టర్ లక్ష్మి

భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజి ఇన్నోవేషన్ యూనివర్శిటి 2024 మే 17 నుండి 18వ తేదీ వరకు పరిశోధనతో సృజనాత్మకత మరయు ఆవిష్కరణలపై 3వ అంతర్జాతీయ సదస్సును హైద రాబాద్‌లో నిర్వహించారు.డాక్టర్ లక్ష్మి ఈశ్వరి (సిడి ఏసి సెంటర్ హెడ్)సిడిఏసి (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి భారత ప్రభుత్వం) ముఖ్యఅతిథిగా హాజరై వివిధ రంగాలలో పరిశోధనలో సృజనాత్మకతను చేర్చడం మరియు సిడిఏపి యొక్క విధుల గురించి పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శ్రీ విశ్వనాధ్‌నాయక్ మాజి డైరెక్టర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి అకాడమి (భారత ప్రభుత్వం) ఇంజనీరింగ్ మరియు అనుబంధ రంగాలలో సమస్య పరిష్కార సాంకేతికతలను గురించి వివరించారు.బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీ ఛాన్సలర్ డాక్టర్ రూపా వాసుదేవన్ వినూత్న ఉత్పత్తులు మరియు ప్రక్రియలకు దారితీసే ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల గురించి ప్రతినిధులకు వివరించారు.ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి ప్రతినిధులకు స్వాగతం పలికారు.మరియు విద్యార్థులు అధ్యాపకులలో పరిశోధన మరియు విశ్వవిద్యాలయం ఎలా ప్రోత్సాహిస్తుందో వివరించారు.ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలు విదేశాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు.ఉత్తమ పేపర్ ప్రజెంటర్లకు అవార్డులు మరియు ప్రతినిధులందరికి సిర్టఫికేట్లు పంపిణీ చేశారు.

భార్యపుట్టింటికి వెళ్లిందని భర్త ఉరివేసుకొని ఆత్మహత్య

గోరంట్ల మే 18 ప్రభాతవార్త

మృతుడు శివ (ఫైల్ ఫోటో)

భార్యగొడవపడి పుట్టింటకి వెళ్లిందని భర్త మనోవేదనకు గురై తన ఇంటిలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోరంట్ల పట్టణంలో చొటుచేసు కుంది.సిఐ సుబ్బారాయుడు తెలపిన వివరాల మేరకు గోరంట్ల పట్టణంలోని వడ్డి వారి వీధిలో కాపురం ఉంటున్న ఎరికల శివ(36) హమాలీ పనితో పాటు బొలెరో వాహనం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.అయితే తన భార్య గత మూడు నెలల క్రితం గొడవపడి పుట్టింటికి వెళ్లిపోవడంతో తను కాపురం ఉన్న రేకుల షెడ్డులో ప్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడినట్లు తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు ఉండడంతో ఇద్దరు కుమారులు శివ తల్లి చెన్నమ్మ వద్ద ఉంటున్నారు.భార్య విషయమై తన కుమారుడు మృతి చెందాడని తల్లి చెన్నమ్మ తో పాటు బంధువులు విలపించారు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఘనంగా వాసవీ జయంతి వేడుకలు

సంగీత కచేరి నిర్వహిస్తున్న గాయకులు

గోరంట్ల మే 18 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం వాసవీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండి వాసవి మాతను ప్రత్యేకంగా అలంకరించారు. హోమాలు, పూజలు అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలను నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సంగీత కచేరి కార్యక్రమం అలరించింది.అదే విధంగా ఆర్యవైశ్య సంఘాలల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగేంద్ర శర్మ వాసవి మాతను ప్రత్యేక వాహనంలో అలంకరించి పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బలరాం గుప్తా,జనార్ధన్ గుప్తా,సుధాకర్,నందగోపాల్, మంజునాధ్,ప్రసాద్, మణికంఠ,వెంకటేష్,శ్రీనాధ్,రాజా,మురళి,విజయ్‌కుమార్ లతో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అలరించిన సాయి లీలామృతం

పుట్టపర్తి రూరల్ మే 18 ప్రభాతవార్త

నృత్య ప్రదర్శన చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు,

ప్రముఖ అధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో చెన్నైకి చెందిన సాయి భక్తులు శనివారం పర్తియాత్రగా పుట్టపర్తి ప్రశాంతినిలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా సాయికుల్వంత్ సభామండపంలో ఉదయం చెన్నై భక్తులు వేద పఠనంతో వారి కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం ఆగ్నేయ

04ATP13_04ATP13.qxd 18-05-2024 PM 10:38 Page 1

వైభవంగా వాసవి జయంతి

హిందూపురం టౌన్, మే 18 ప్రభాతవార్త

పట్టణంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవిమాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవిజయంతి సందర్భంగా దివ్యాలంకరణలో జగన్మాత దర్శనమిచ్చారు. అదేవిధంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జెపికె రాము, కార్యదర్శి శ్రీకాంత్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం, మే 18 ప్రభాతవార్త

వాసవి జయంతి సందర్భంగా శనివారం హిందూపురం పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత మూలవిరాట్‌కు విశేష అలంకరణతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని వాసవి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సెరెండర్ సెలవు బిల్లులు వెంటనే అందించండి...

కణేకల్లు, మే 18 ప్రభాతవార్త:

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం...

కణేకల్లు మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న యం.కుమార్ జూని యర్ అసిస్టెంట్, ఎం.మారుతి ప్రసాద్ రికార్డు అసిస్టెంట్లు, హెచ్.తిరుపాల్ బిల్లు కలెక్టర్, కె.రాజేశ్వరి శ్యానిటరీ మేస్త్రి, జి.సుశీలమ్మ ఆఫీస్ సబార్డినేట్ మరియు కె. వెంకటేశులు స్వీపర్, పి.మల్లికార్జున స్వీపర్, సి.మల్లిక్లకార్జున స్వీపర్, హెచ్.లక్ష్మిదేవిలు ఆర్థిక సెలవు జీతాల బిల్లు పెట్టామని వెంటనే సెలవు బిల్లులు అందించాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గూడెన్నకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి ఎంపిడిఓ మా వినతి పత్రాలు ఆమోదము తెలిపి సంబంధిత సీనియర్ సహాయకులు అయిన కె.హనుమంతప్పకి ఇవ్వమని తెలిపారన్నారు. మేమంతా ఆర్జీలను సీనియర్ సహాయకులకు అందజేశామన్నారు. మాతో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వారి సరండెర్ లీవు బిల్స్ మాత్రమే మంజూరు కావడం జరిగిందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీ సిబ్బంది మా యొక్క సరండెర్ లీవు బిల్స్ మాత్రం స్టేటస్ పెండింగ్ అని చూపడం జరిగిందని, కావున మాకు మాత్రమే ఎందుకు ఆలస్యం కావడం అర్థం కాలేవడం లేదని వారు ప్రశ్నించారు. పంచాయితీ సిబ్బంది బిల్లును మాత్రమే ఉమ్మడిగా పెట్టడం వల్ల ఆ యొక్క బిల్లు మూడు లక్షలు పై బడి ఉన్నందున పాస్ అవ్వడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని మండల పరిషత్ సహాయకులను ప్రశ్నించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, ఇక నైనా మీ పంచాయితీ సిబ్బంది నాతో సరిగా నడుచుకొనని నేను చెప్పినట్లు వింటే ఇటువంటి సమస్యలు పునరావృత్తం కాకుండా ఉంటాయని, జాగ్రత్తగా ఉండాలని మమల్ని వారు హెచ్చరించారన్నారు. కావున దీని బట్టి సీనియర్ సహాయకులు గ్రామ పంచాయితీ బిల్లును ఉద్దేశ పూర్వకంగా రాకుండా చేశారని, తక్షణమే బిల్లు మంజూరు చేయాలని వారు కోరారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి గాయాలు

రాయదుర్గం రూరల్, మే 18 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండల పరిధిలోని పాలవెంకటాపురం గ్రామానికి చెందిన అశోక్, శ్రావణి దంపతులు తమ స్వగ్రామం నుండి కర్ణాటక ప్రాంతంలో తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా శనివారం ఉదయం 11గంటల సమయంలో పట్టణ సమీపంలోని పైతోట వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రిందకు పడటంతో అశోక్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు వారిని గమనించి ఆటో ద్వారా రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు వైద్యం నిర్వహించారు. శ్రావణికి ఏమాత్రం గాయాలు కాకుండా బయటపడింది. ఈ విషయంపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రేపు జాబ్ మేళా....

రాయదుర్గం రూరల్, మే 18 ప్రభాతవార్త:

ఈ నెల 20వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో భారీ జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుగొండకు చెందిన కియా అనుబంధ కంపెనీ వారు రాయదుర్గం పట్టణంకు వస్తున్నారని, జిల్లాకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని వారు తెలిపారు. డిప్లొమ, బీటెక్, డిగ్రీ ఏ బ్రాంచ్‌లలో నైనా పూర్తి చేసిన వారు సర్టిఫికేట్లతో ఈ నెల 20వ తేదీన సోమవారం ఉదయం 9గంటలకు కళాశాల వద్దకు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 7663901820, 9182920381ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.

అంబేద్కర్ నగర్లో తాగునీటి కష్టాలు

రాయదుర్గం, మే 18 ప్రభాతవార్త:

పట్టణంలోని అంబేద్కర్ నగర్ 19వ వార్డులో గత 9రోజులుగా మున్సిపాలిటి అధికారుల నిర్లక్ష్యంతో తాగునీరు అందకపోవడంతో ఆ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు రోజులు తర్వాత వదలాల్సిన త్రాగునీరు 9రోజులైనా అందించకపోవడంతో త్రాగునీటి కోసం వార్డు ప్రజలు నానా అవస్థలకు గురవుతూ మున్సిపల్ అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. వాటర్ వర్కర్స్ ప్రతి రోజు ఒక సాకుతో త్రాగునీరు అందించడం లేదని వాపోతున్నారు. పైపులైన్లు పగిలిందని, వాటర్ ట్యాంక్ లోడ్ కాలేదని, కరెంటు లేదని, శనివారం వీరాపురంలో మోటర్ కాలిపోయిందని కుంటి సాకులు చెబుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మున్సిపల్ ఏఈ వాటర్ అందని వార్డులకు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడంలో కూడా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆ వార్డు మహిళలు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే పట్టణంలోని పలు వార్డులో నెలకొన్న నీటటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 18 ప్రభాతవార్త

ఏపి సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం సాయంత్రం సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూముల్లో ఈవిఎంలు, వివి ప్యాట్లను సురక్షిత నిల్వ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఐజిలు, డిఐజిఓలు, సిపిలు, ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఎస్పిలు ప్రతాప్‌కుమార్, మునిరాజు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి

స్ట్రాంగ్ రూమును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి

హిందూపురం టౌన్, మే 18 ప్రభాతవార్త

హిందూపురం పట్టణ సమీపంలోని బిట్ కళాశాలలో వున్న స్ట్రాంగ్ రూములను శనివారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పి మాధవరెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత మధ్య వివి ప్యాట్లు, ఈవిఎంలు సురక్షితంగా వున్నాయన్నారు. ఎస్పి మాధవరెడ్డి విధి నిర్వహణలో వున్న సిబ్బంది స్ట్రాంగ్ రూముల వద్ద అప్రమత్తంగా వుండాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల చుట్టుపక్కల 144 సెక్షన్ అమలులో వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల పరిశీలన

అనంతపురం కలెక్టరేట్, మే 18 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో శనివారం సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారీకేడింగ్ ఏర్పాట్లు చేపట్టాలని, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేకంగా బ్యారీకేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో టేబుల్స్ ఏర్పాటు, లైట్లు, ఫ్యాన్లు, తదితర అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వెన్నెల శ్రీను, నోడల్ అధికారులు ఓబులరెడ్డి, సురేంద్ర, వీర్రాజు, చౌదరి, రూప్లనాయక్, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

స్టేట్ టాపర్‌గా అనంత సీడ్స్ కళాశాల యువకుడు దబ్బర నితిన్ చౌదరి

దబ్బర నితిన్ చౌదరి

అనంతపురం, మే 18 ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ ఈ సంవత్సరం జనవరిలో నిర్వహించిన పారా మెడికల్ కోర్సులో డిప్లమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీలో అనంత యువకుడు దబ్బర నితిన్ చౌదరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ టాపర్‌గా నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎంఎల్‌టి కోర్సులో 23 మంది డిస్టెన్షన్‌లో పాస్ అయ్యారు. అందులో 9 మంది అనంతనగరంలోని సీడ్స్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీకి చెందిన విద్యార్థులు ఉండడం మా కళాశాలకు గర్వకారణమని సీడ్స్ కళాశాల కరస్పాండెంట్ పత్తిపాటి రంగనాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ చరిత్రలోనే 84.16 శాతం ఉత్తీర్ణతతో ఎక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థిగా మా కళాశాల నితిన్ ఖ్యాతిని పొందడం మా కళాశాలకు గర్వకారణంఅని తెలిపారు. 2024 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ టాపర్‌గా దబ్బరనితిన్ నిలవడం చాలా మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. స్టేట్ టాపర్ నితిన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఎక్కువ మార్కులు సంపాదించడానికి మా కళాశాల ఉపాధ్యాయులు, మా కరస్పాండెంట్ రంగనాయకులు, మా తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహమే కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ కళాశాల కరస్పాండెంట్ రంగనాయకులు, డైరెక్టర్ కార్తిక్, అధ్యాపకులు డాక్టర్ ఆదిరెడ్డి, పరదేశినాయుడు, భరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అబద్దాల అమిత్‌షా

- పోలవరం ఆలస్యానికి ఎవరు కారణం..?

అనంతపురం, మే 18 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికల సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధర్మవరం బహిరంగ సభలో ఏపిలో కూటమికి అధికారం అప్పగిస్తే,రెండు సంవత్సరములలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పి మరొక్కసారి ఆంధ్ర ప్రజలను మోసం చేయడానికి పూనుకున్నాడ అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. యుపిఏ ప్రభుత్వం, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, విభజన చట్టంలో 19(ఎ) కింద పొందుపరిచి కేంద్రమే పూర్తి చేయాలని చెప్పింది.

2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రధానంగా బిజెపి ప్రభుత్వం పూర్తి చేయడానికి పది సంవత్సరాలు ఎందుకు ఆలస్యం చేశారు. ఈ ఆలస్యానికి కారణం బిజెపి కాదా..? ఇది ఒక రకంగా ఏపి ప్రజలపై పగబట్టడమే నన్నారు. 2014లో ఏపిలో కూడా ఇదే కూటమికి ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారు. అయినా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. చేయకపోగా ఐదు సంవత్సరాలు అధికారాన్ని అనుభవించి చివరలో కూటమి చీలికలు పేలికలై, పోలవరాన్ని చంద్రబాబు ఏటిఎంగా మార్చుకున్నాడని, మోదీ, బార్యనే మాడలేని వాడు దేశాన్ని ఎలా పాలిస్తాడని చంద్రబాబు, ఒకరినొకరు దూషించుకొని, కత్తులు దూసుకున్నారన్నారు. మరలా ఈనాడు తగుదునమ్మాఅని ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పడం అంటే ఇతనికి పోలవరం పూర్వాపరాలు తెలుసా..? తెలియదా.. తెలిసి నటించడమా..? బిజెపి కర్నూలు డిక్లరేషన్ అమిత్‌షాకు, కేంద్రానికి తెలియకనే చేశారా.. అలా చేసి ఉంటే ఆ డిక్లరేషన్‌కు విలువ ఉన్నదా..? ఉంటే రాయలసీమకు రాజధాని, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి నికర జలాల కేటాయింపులపై ఏమని బదులిస్తారని ప్రశ్నించారు.

సీఎం.జగన్‌మోహన్‌రెడ్డికి వీడ్కోలు పలికిన వైకాపా నేతలు

వైఎస్.జగన్‌తో వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, మే 18 ప్రభాతవార్త

కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనకు బయల్దేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు జోగి రమేష్, కొట్టు సత్యనారాయణ, ఎన్పి నందిగంసురేష్, ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సామినేని ఉదయ్‌భాను, ఎమ్మెల్సీలు తలసీల రఘురామ్, మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు వీడ్కోలు పలికారు.

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సెండాప్ చెబుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

వితన వేరుశనగకు దరఖాస్తు చేసుకోండి - ఏఒ శ్రీలత

లేపాక్షి, మే 18 ప్రభాతవార్త

మండలంలోని రైతులు ఖరీఫ్ సీజన్‌లో సబ్సిడీ విత్తన వేరుశనగకు ఆయా పంచాయతీ కేంద్రాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. అర ఎకరా వున్న రైతులకు 30 కిలోల బస్తా అందచేయడం జరుగుతుందన్నారు. ఎకరా వున్న రైతుకు 30 కిలోల విత్తన బస్తాలు రెండు, ఒక ఎకరం పైబడి వున్న రైతులకు మూడు వేరుశనగ బస్తాలను అందచేయడం జరుగుతుందన్నారు. కె-6 రకం విత్తనానికి 30 కిలోల ధర 2850 రూపాయలు కాగా సబ్సిడీ 1140 రూపాయలు పోను 1710 రూపాయలు రైతులు చెల్లించాలన్నారు. రాయితీ విత్తన వేరుశనగ అవసరమైన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు, మొబైల్ ఫోన్ నెంబర్ తీసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే విత్తన వేరుశనగ పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు.

అకాల వర్షం అపార నష్టం

శెట్టరు, మే 18 ప్రభాతవార్త

మాట్లాడుతున్న రైతు

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం ఈదురుగాలులు, భారీ వర్షానికి పలు చోట్ల రైతులకు చాలా ఇబ్బంది కలగింది. రైతులు అపార నష్టం చవి చూశారు. లక్ష్మణ్‌పల్లి పంచాయితీలోని తిప్పేస్వామి పొలంలో టమోటో, దానిమ్మ, పంట చాలా వరకు గాలులకు కొమ్ములు విరిగి, వర్షానికి టమోటో నాటిన పైరు సైతం కొట్టుకుపోవడం జరిగింది. ఈ సందర్భంగారైతు మాట్లాడుతూ.. తనకు దాదాపుగా లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభాతవార్తతో తెలియజేశారు. వర్షం వచ్చినందుకు ఆనందపడ్డారు, పంట నష్టం జరిగినందుకు బాధపడాలో తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు..

రాయదుర్గం రూరల్, మే 18 ప్రభాతవార్త:

మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగాబిషేకం, తైలాబిషేకం, పుష్పాబిషేకం, పంచామృతాబిషేకం, మహామంగళహారుతులు గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చారు.

ఘనంగా వాసవిజయంతి వేడుకలు....

రాయదుర్గం, మే 18 ప్రభాతవార్త:

పట్టణంలోని నగరేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయంతి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా వాసవి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న వాసవి మాతకు అర్చకులు ఉదయాన్నే గంగపూజ, సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం తదితర పూజలు చేపట్టారు. అనంతరం సాయంకాలం అమ్మవారిని దుర్గం పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ సహాయకుడితో తన కారును శుభ్రం చేయించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున

రాయదుర్గం, మే 18 ప్రభాతవార్త:

రెవెన్యూ కార్యాలయం పనులు మరియు ప్రజల పనులను చేయాల్సిన గ్రామ రెవెన్యూ సహాయకులతో స్థానిక తహసీల్దార్ తన సొంత కారును శుభ్రం చేయించడాని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం(సిఐటియు) తీవ్రంగా ఖండిస్తోందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విఆర్ఏలు ఉన్నది రెవెన్యూ పనులు చేయడానికి అంతేగానీ తహసీల్దారుల సొంత పనులను చేయడానికి కాదని సిఐటియు తీవ్రంగా హెచ్చరిస్తోందన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులను కార్లు శుభ్రం చేయడం లాంటి పనులకే కాకుండా గ్రామ రెవెన్యూ సహాయకులను తహసీల్దార్లు తమ యొక్క కారులకు డ్రైవర్లుగా మరియు వారి ఇళ్లలో పనులు చేయించుకోవడం కోసం ఉపయోగించుకోవడం లాంటి వెట్టి చాకిరి పనులను కూడా చేయించుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదని సిఐటియు తీవ్రంగా హెచ్చరిస్తోందన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులు చేయాల్సిన పనులను వారితో చేయించుకోకుండా కార్యాలయ పనులకు సబంధం లేని ఇలాంటి వెట్టి చాకిరి పనులను చేయించుకుంటున్న ఆ అధికారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐటియు తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

రామగిరిలో భారీ వర్షం

రామగిరి, మే 18 ప్రభాతవార్త

కానుగులకుంటలో పొలాల్లో గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

మండల కేంద్రమైన రామగిరితో పాటు చెరోలపల్లి, కానుగులకుంట, పేరూరు తదితర గ్రామాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. శుక్రవారం సాయంత్రం కూడా వర్షం కురవడం, శనివారంకూడా భారీగా వర్షం కురవడంతో గుంతల్లో నీరు చేరి వంకలు పొర్లాయి. గత ఏడాది ఇంత వర్షం రాలేదని, ఈ సారి వర్షం భారీగా రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. చెర్లోపల్లివద్ద పోలేపల్లికి వెళ్లే వంక భారీగా పారుతుండటంతో గ్రామస్తులు దానినిచూసి ఆనందం వ్యక్తం చేశారు. రామగిరి చెరువుతోపాటు పలు గుంతలు, పొలాల్లో నీరు చేరింది.